# D.El.Ed

# Question Paper

Code No. : **314-L**

**ಕರ್ನಾಟಕ ಪ್ರೌಢ ಶಿಕ್ಷಣ ಪರೀಕ್ಷಾ ಮಂಡಳಿ, ಮಲ್ಲೇಶ್ವರಂ, ಬೆಂಗಳೂರು, 560 003**

**KARNATAKA SECONDARY EDUCATION EXAMINATION BOARD, MALLESHWARAM, BENGALURU, 560 003**

# ಪ್ರಥಮ ವರ್ಷದ ಡಿ.ಎಲ್.ಇಡಿ. ಮುಖ್ಯ ಪರೀಕ್ಷೆ, ಜುಲೈ, 2022

# First Year D.El.Ed. Main Examination, July, 2022

| | | |
|---|---|---|
| Subject / ವಿಷಯ | : | **Facilitating Learning ( LPS )**<br>**First Language – TELUGU**<br>**ಕಲಿಕೆಯನ್ನು ಅನುಕೂಲಿಸುವುದು (ಕಿ.ಪ್ರಾ.ಶಾ.)**<br>**ಪ್ರಥಮ ಭಾಷೆ – తెలుగు** |
| Date of Exam. / ಪರೀಕ್ಷೆಯ ದಿನಾಂಕ | : | 06. 07. 2022 |
| Maximum Marks / ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು | : | 60 |
| Duration of Exam. / ಪರೀಕ್ಷೆ ಅವಧಿ | : | 3 hours / 3 ಗಂಟೆಗಳು |
| Time / ಸಮಯ | : | 10.00 A.M. to 1.00 P.M. |

## *ಅಭ್ಯರ್ಥಿಗೆ ಸಾಮಾನ್ಯ ಸೂಚನೆಗಳು / General Instructions to the Candidate :*

1. ಅಭ್ಯರ್ಥಿಗಳು ತನ್ನ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆಯನ್ನು ಪ್ರವೇಶ ಪತ್ರದಲ್ಲಿ ಮುದ್ರಿಸಿರುವಂತೆಯೇ ಉತ್ತರ-ಪುಸ್ತಿಕೆಯಲ್ಲಿ ನೀಡಿರುವ ನಿಗದಿತ ಸ್ಥಳದಲ್ಲಿ ಸ್ಪಷ್ಟವಾಗಿ ಬರೆಯಿರಿ.
   Candidates should write their Register Number on the Answer Booklet as printed in their admission ticket.
2. ಅಭ್ಯರ್ಥಿಗಳು ಹೆಚ್ಚುವರಿ ಉತ್ತರ ಹಾಳೆಗಳನ್ನು ಪಡೆದಲ್ಲಿ, ಉತ್ತರ ಹಾಳೆಗಳ ಮುಖಪುಟದ ಮೇಲಿನ ನಿಗದಿತ ಸ್ಥಳದಲ್ಲಿ ಮುಖ್ಯ ಉತ್ತರ-ಪುಸ್ತಿಕೆಯ ಕ್ರಮ ಸಂಖ್ಯೆಯನ್ನು ಬರೆಯತಕ್ಕದ್ದು.
   Candidates should write their Main Answer Booklet Number on the additional answer sheets in the space provided.
3. ಈ ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆಯನ್ನು ಹಿಮ್ಮುಖ ಜಾಕೆಟ್ ಮೂಲಕ ಮೊಹರು (ಸೀಲ್) ಮಾಡಲಾಗಿದೆ. ಪರೀಕ್ಷೆ ಪ್ರಾರಂಭವಾಗುವ ಸಮಯಕ್ಕೆ ನಿಮ್ಮ ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆಯ ಬಲಬದಿ ಪಾರ್ಶ್ವವನ್ನು ಕತ್ತರಿಸಿ, ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆಯಲ್ಲಿ ಎಲ್ಲಾ ಪುಟಗಳು ಇವೆಯೇ ಎಂದು ಪರೀಕ್ಷಿಸಿಕೊಳ್ಳಿ.
   This Question Paper has been sealed by reverse jacket. You have to cut on the right side to open the Question Paper at the time of commencement of the examination. Check whether all the pages of the Question Paper are intact.
4. ಅಭ್ಯರ್ಥಿಗಳು ನಿಗದಿಪಡಿಸಿದ ಸ್ಥಳವನ್ನು ಹೊರತುಪಡಿಸಿ ಇನ್ನಿತರೇ ಯಾವುದೇ ಪುಟಗಳಲ್ಲಿ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ, ಗುರುತು ಹಾಗೂ ಚಿಹ್ನೆ ಇನ್ನಿತರೆ ಯಾವುದೇ ಮಾಹಿತಿಗಳನ್ನು ಬರೆಯಬಾರದು. ಒಂದು ವೇಳೆ, ಈ ಬಗೆಯ ಯಾವುದೇ ಮಾಹಿತಿಗಳನ್ನು ಉತ್ತರ-ಪುಸ್ತಿಕೆಯಲ್ಲಿ ಬರೆದ ಪಕ್ಷದಲ್ಲಿ ಅಂತಹ ಉತ್ತರ-ಪುಸ್ತಿಕೆಯನ್ನು ಮೌಲ್ಯಮಾಪನಕ್ಕೆ ಪರಿಗಣಿಸಲಾಗುವುದಿಲ್ಲ.
   Candidates should not write Register Number, mark, sign or any other information in the Answer Booklet except in the specified place. In case, it is found any information in the sheets of the answer scripts such answer scripts will not be considered for evaluation.
5. ಪರೀಕ್ಷಾ ಸಮಯದಲ್ಲಿ ಅಭ್ಯರ್ಥಿಯು ಪರೀಕ್ಷಾ ಅವ್ಯವಹಾರದಲ್ಲಿ ತೊಡಗಿಸಿಕೊಂಡಿರುವುದು ಕಂಡುಬಂದಲ್ಲಿ ಹಾಗೂ ಪರೀಕ್ಷಾ ಸೂಚನೆಗಳನ್ನು ಉಲ್ಲಂಘಿಸಿದ್ದಲ್ಲಿ ಅಂತಹ ಅಭ್ಯರ್ಥಿಯ ವಿರುದ್ಧ ಪರೀಕ್ಷಾ ನಿಯಮಾನುಸಾರ ಶಿಸ್ತು ಕ್ರಮಕ್ಕೆ ಗುರಿಪಡಿಸಲಾಗುವುದು ಮತ್ತು ಅಂತಹ ಅಭ್ಯರ್ಥಿಯ ಉತ್ತರ-ಪುಸ್ತಿಕೆಯನ್ನು ಮೌಲ್ಯಮಾಪನಕ್ಕೆ ಪರಿಗಣಿಸಲಾಗುವುದಿಲ್ಲ.
   Candidate found to be indulging in malpractice during examination and violating examination instructions, action will be taken against such candidate as per the examination rules and his / her Answer Booklet will not be considered for evaluation.
6. ಉತ್ತರ ಬರೆಯಲು ಕಪ್ಪು / ನೀಲಿ ಶಾಯಿಯ ಬಾಲ್ ಪಾಯಿಂಟ್ ಪೆನ್ ಮಾತ್ರ ಉಪಯೋಗಿಸತಕ್ಕದ್ದು.
   Use black / blue ball point pen only to write the answers.

ಇಲ್ಲಿಂದ ಕತ್ತರಿಸಿ

**TEAR HERE TO OPEN THE QUESTION PAPER**
**ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ**

**Tear here**



institutes.aglasem.com
aglasem.com

**సూచన:** i) ఈ ప్రశ్న పత్రంలో మూడు భాగాలున్నాయి. ఆయా భాగములోని సూచనలకు అనుగుణంగా ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) సమాధానాలు స్పష్టంగా ఉండాలి. నిర్దేశించిన పరిమితిని దాటకూడదు.

iii) వర్తనీ ( Spelling ) దోషాలు, భాషా దోషాలు లేకుండా సమాధానాలు రాయండి.

## భాగము – I

**కింది ప్రతి ప్రశ్నలకు నాలుగు పర్యాయ జవాబులివ్వడమైనది. ఏదేని సరైన ఒక జవాబును మాత్రం ఎన్నుకుని రాయండి. ప్రశ్నలన్నియూ తప్పనిసరి : 1 × 10 = 10**

1. భాష అను పదము ఏ ధాతువు నుంచి ఉద్భవించింది

(A) బాస (B) బస

(C) భాష్ (D) భాష

2. ‘యక్షగానం’ అంటే

(A) మరాఠీల పాట (B) బిరన్నల పాట

(C) యక్షుల పాట (D) తమిళుల పాట

3. కథానిక అనే పదానికి మరోక వ్యవహారనామం

(A) మాటకథ (B) పెద్దకథ

(C) గల్పిక (D) చిన్నకథ

4. తెలుగులో మొట్ట మొదటి కథానిక ఏది

(A) దిద్దుబాటు (B) నవమి చిలుక

(C) బ్రహ్మయ్యగారి పెళ్ళి (D) లవణరాజు కల

5. ప్రాథమిక తరగతుల్లో ఎక్కువ ఉపకరించేది

(A) ఉక్తరచన (B) ఉక్తలేఖనం

(C) వకృత్యం (D) వ్యాసరచన

6. మాధ్యమిక దశలో ఏ పటనమునకు ప్రాధాన్యత ఇస్తారు

(A) ప్రకాశ పఠనం (B) మౌన పఠనం

(C) బాహ్య పఠనం (D) పైవన్ని

7. ఉపాధ్యాయుడు చెప్పే లేఖనం

(A) దృష్టలేఖనం (B) ఉక్తలేఖనం

(C) చూచిరాత (D) అభ్యసనం

8. భాషనైపుణ్యాలు ఎన్ని

(A) రెండు (B) మూడు

(C) నాలుగు (D) ఐదు



institutes.aglasem.com
aglasem.com

9. నలి–కలి పద్ధతిని మొదట ప్రవేశ పెట్టిన రాష్ట్రం

(A) కర్ణాటక (B) తమిళనాడు

(C) కేరళ (D) ఆంధ్రప్రదేశ్

10. జాతీయ ఉపాధ్యాయుల దినం

(A) అక్టోబర్ 5 (B) నవంబర్ 5

(C) సెప్టెంబర్ 5 (D) డిసెంబర్ 5

## భాగము – II

**కింది ప్రశ్నలలో ఏవేని ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు : 2 × 5 = 10**

11. భాష స్వరూపమును తెల్పుము.
12. బిగ్గరగా చదవటంలో వలన కలిగే ప్రయోజనాలేవి ?
13. పరావర్శన సాహిత్యం విద్యార్థికి ఏవిధంగా ఉపయోగ పడుతుందో తెల్పుము.
14. ఇంటి నుండి పాఠశాలకు విద్యార్థి యొక్క భాష నైపుణ్యాన్ని తెల్పండి.
15. చేర్చుకోవడం అనగానేమి ?
16. నిధానముగా నేర్చుకొనే విద్యార్థి సమస్యలను పరిష్కార మార్గాలు తెల్పండి.
17. భాష నేర్చుకోవటములో సాహిత్యం మరియు స్థానిక వనరుల పాత్రను తెల్పుము.

## భాగము – III

**కింది ప్రశ్నలలో ఏవేని ఎనిమిది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. ప్రతి ప్రశ్నకు ఐదు మార్కులు : 5 × 8 = 40**

18. భాష నేర్చుకోవటంలో తరగతి బయట తరగతి లోపల విద్యార్థి పాత్రను వివరించండి.
19. భాష అనువాదం గురించి వివరించండి.
20. వినడం అనగానేమి ? వినడం రకాలను పెర్కొనుము.
21. ప్రాథమిక దశలో వినడం మరియు మౌఖిక అభివ్యక్తికరణలో ఎదురయ్యే సమస్యలను వివరించండి.
22. విద్యార్థి చదివే కౌశల్యం పొందిన ఉప కౌశల్యాలను గురించి వివరించండి.
23. నేర్చుకునే తరగతి యొక్క లక్షణాలు తెల్పండి.
24. మౌఖిక అభివ్యక్తి మరియు లిఖితరూప అభివ్యక్తి భేదములను తెల్పుము.
25. భాష యొక్క ప్రగతిని మదింపు చేసే అంశాలేవి ?
26. విద్యార్థి నేర్చుకొనుటకు ఉన్న అడ్డంకులు మరియు వాటిని అధిగమించి నేర్చుకునే మార్గాలేవి ?
27. పిల్లల అభ్యసనముయొక్క మూల్యాంకనాన్ని వివరించండి.
28. బాల సాహిత్య సమిక్షను వివరించండి.



institutes.aglasem.com
aglasem.com

DO NOT WRITE ANYTHING HERE



institutes.aglasem.com

aglasem.com

# Answer Key

institutes.aglasem.com
aglasem.com

ಮಾದರಿ ಉತ್ತರಗಳು

# MODEL ANSWERS

ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : **314-L**

**Code No. : 314-L**

ಡಿ.ಎಲ್.ಇಡಿ. ಪ್ರಥಮ ವರ್ಷ

**D.El.Ed. FIRST YEAR**

## ಕಲಿಕೆಯನ್ನು ಅನುಕೂಲಿಸುವುದು (ಕಿ.ಪ್ರಾ.ಶಾ.)

ಪ್ರಥಮ ಭಾಷೆ – **ತೆಲುಗು**

## FACILITATING LEARNING ( LPS )

**First Language – TELUGU**

ದಿನಾಂಕ : 06. 07. 2022 ]  [ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 60

Date : 06. 07. 2022 ]  [ Max. Marks : 60

**భాగము – I**

కింది ప్రతి ప్రశ్నలకు నాలుగు పర్యాయ జవాబులివ్వడమైనది. ఏదేని సరైన ఒక జవాబును మాత్రం ఎన్నుకుని రాయండి. ప్రశ్నలన్నియూ తప్పనిసరి : **1 × 10 = 10**

1. (C) భాష
2. (C) యక్షుల పాట
3. (D) చిన్నకథ
4. (A) దిద్దుబాటు
5. (B) ఉక్తలేఖనం
6. (B) మౌన పఠనం
7. (B) ఉక్తలేఖనం
8. (C) నాలుగు
9. (A) కర్ణాటక
10. (C) సెప్టెంబర్ 5



institutes.aglasem.com

aglasem.com

## భాగము – II

కింది ప్రశ్నలలో ఏవేని ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు : **2 × 5 = 10**

11. *భాష స్వరూపము :*

తెలుగు భాష అంటే మన భాష, మన భావాలు, ఆలోచనలు, వ్యక్తీకరణకు తెలుగునే వినియోగిస్తాము అలా చూస్తే మన భాష ఉనికిలో ఒక భాగమే అయింది.

- భాష సృజనాత్మకంగా ఉంటుంది.
- భాష ఎప్పుడు మార్పు చెందుతూ ఉంటుంది.
- తెలుగు ప్రాంతాలలో అనేక మాండలికాలు ఉన్నాయి. పిల్లల భాషను గౌరవించాలి.

12. *బిగ్గరగా చదవటం వలన కలిగే ప్రయోజనాలు :*

చదవడం కొన్ని కారణాల వల్ల ముఖ్యమౌతుంది. అక్షరాలు, పదాలు, వాక్యాలను బిగ్గరగా చదవటం వలన ఉచ్చారణ అభ్యసనం అవుతుంది. సరైన స్వరభారంతో అర్థమయ్యేటట్టు చదవాలి. పిల్లలకు ఇలా బిగ్గరగా చదవడం వలన మౌఖికంగా చదవడం వలన చదవగల నసే ఆత్మవిశ్వాసం ఏర్పడుతుంది.

13. *పరామర్శన సాహిత్యం వలన విద్యార్థికి కలుగు ప్రయోజనాలు :*

పదకోశం మరియు ఇతరే వనరులను అంద జేయడం – చదివే స్థలంలో అవసరమైన పరామర్శన వనరులు ఉండడం మంచిది. ఒక విజ్ఞాని గురించి పాఠాన్ని చదివే సందర్భంలో ఆ విజ్ఞాని పనిచేసిన క్షేత్రం గురించి సమాచారం ఉండే పుస్తకం లేదా వెబ్ వనరులను అందజేయవచ్చు. ఇందువల్ల చదివేటప్పుడు ఉద్భవించిన అనేక ప్రశ్నలకు తక్షణమే జవాబు తెలుసుకొనుటకు సాధ్యం అవుతుంది.

14. *ఇంటి నుండి పాఠశాలకు విద్యార్థి యొక్క భాష నైపుణ్యం :*

పిల్లల వారి ఇంటి భాషనే అలవాటుగా చేసుకొని అదే విధంగా మాట్లాడాలి. పాఠశాల యొక్క ఉద్దేశ్యం కానే కాదు. పిల్లలు వారి పరిసరం యొక్క భాషనే గౌరవిస్తూ సర్వసమ్మతమైన భాషను నేర్చుకొనేది అనివార్యం ఆపేక్షణియం. అయితే ఈ భాషను పిల్లవానికి 'మెంగలేని గుటుకులా' మారకుండా. మెట్టు మెట్టుగా పరిచయం చేయాలి. పాఠశాల ఉపాధ్యాయులు ప్రతి పిల్లవాని ప్రతి ఇంటి సన్నివేశం నేపథ్యం గుర్తించటం అవసరం.

15. *చేర్చుకోవడం అనగా :*

తరగతిలోని ప్రతి విద్యార్థి తన సామర్థ్యానికి అనుగుణంగా రాయడం పెరగడం, సాధించటానికి అనుకూలించు విద్యా, ఆచరణాలను, ఆలోచలను నేర్చుకోవడం అనవచ్చు. ఇది అను



institutes.aglasem.com
aglasem.com

Inclusion ఆంగ్ల పదము యొక్క అర్థం. పిల్లలందరిని చేర్చుకొని తరగతి ఆచరణాలను చేర్చుకోవడం / విలీనం అవుతుంది. చేర్చుకునే ప్రతి తరగతిలో తన వ్యక్తిత్వాన్ని కాపాడుకొని అందరినీ కలుపుకొనే వాతావరణం ఉంటుంది.

16. ***నిధానముగా నేర్చుకొనే విద్యార్థి సమస్యలను పరిష్కార మార్గాలు :***

వీరికి చాలా వైవిధ్యమైన వనరులను ఉపయోగించాలి. అమూర్త కల్పనకు వివిధ రీతిలో ఉదాహరణలను ఇవ్వాలి.

***ఉదా. :*** వేమన పద్యాలు బోధిస్తున్నప్పుడు. వాటిలో వచ్చే వస్తువులను, చిత్రపటాలను చూపించాలి.

ఇది మాత్రం కాకుండ సామాజిక, ఆర్థిక, కుటుంబ విషయాలను నేర్చుకునే దాని మీద ప్రభావం చుపుతాయి. ఉపాధ్యాయులు ఈ పిల్లల సమస్యలకు. సందర్భానికి తగినట్టు పరిహారాలను కనుక్కోవాలి.

17. ***భాష నేర్చుకోవటములో సాహిత్యం మరియు స్థానిక వనరుల పాత్ర :***

- సాహిత్యం జీవితం గురించి వస్త్వాశ్రయంగా నేర్పుతుంది.
- సాహిత్యం రసాస్వాదన జరగాలంటే సాహిత్య పఠనం / అధ్యయనములో నిమగ్నులు కావటం ముఖ్యం.
- స్థానికంగా లభించే జానపద సాహిత్య వనరులను భాష నేర్చుకోవడానికి వినియోగించవచ్చు.

## భాగము – III

**కింది ప్రశ్నలలో ఏవేని ఎనిమిది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. ప్రతి ప్రశ్నకు ఐదు మార్కులు : 5 × 8 = 40**

18. ఒక శాస్త్ర వేత్తకు తెలుగు సంకీర్ణ నియమాలు పొంది ఉన్న శాస్త్రీయ భాష అయితే ఒక తెలుగు వాడికి ఇది ఏమైనా చెప్పడానికి, వినడానికి. పాడుకోవడానికి, ఆలోచించడానికి, పనిచేయడానికి మనకు కావలసిన రీతిలో ఉపయోగించు సాధనము. తెలుగు సాహిత్యం పరంపరను గమనిస్తే తెలుగులో భావనలు అభివ్యక్తీకరణలకు నిర్మాణ సాహిత్యం కన్నా విచార సాహిత్యం ప్రమాణం తక్కువ. వెనుకటికాలంలో సంస్కృతం విద్యలో భాషగా పరిగణించేవారు.

- ఇప్పటి సమాజంలో పాల్గొనడానికి భాష చాలా అవసరం పెరిగింది.
- లిఖిత భాష అవసరం మునుపటి కంటే ఎక్కువైనది.
- పిల్లల అభివ్యక్తికి అధిక అవకాశాలు ఇవ్వాలి.
- భాషలో విద్యార్థికి అభిరుచిపెంచడం, భాష తరగతి ఉద్దేశం.



institutes.aglasem.com
aglasem.com

19. ***భాష అనువాదం :***

భాష ఇంకొక గుణం మార్పు చెందడం – పరిణామం చెందటం. అన్ని జీవద్భాషలు మార్చపు చెందుతుంటాయి మరియు అభివృద్ధి చెందుతుంటాయి. తెలుగులో దిన్ని మనం సులభంగా గమనించవచ్చు.

ప్రాచీన యుగపు తెలుగు, మధ్య యుగపు తెలుగు, ఆధునిక యుగపు తెలుగు భాషలో ఎంతో మార్పు ఉంది. పది సంవత్సరాల క్రితం తెలుగు సినిమాలలో భాషకు నేటి చలన చిత్రంలోని భాషకు మనం చాలా తేడాలను గమనించవచ్చు. తెలుగు వారమైన మనం ఇతర భాష మాట్లాడే ప్రజలతో సంబంధాలు కలిగి ఉంటాయు. ఈ సంబంధం మన వాడుక భాషలో తేడా వస్తుంది.

కన్నడ సంపర్కం ఉన్న మడకశిరలో కొద్దిగా అనే దానికి. రవ్వంత అంటారు ఇలా ఒక భాషలోని మూల పదాన్ని లక్ష్య భాషలోని మార్పు చెందివుంటే పదాలను అనువాదం అనవచ్చు.

తెలుగు మీద ఇంగ్లీష్ భాష ప్రభావం చాలా ఉంది. కొన్ని పదాలను మాములుగానే అనువదిస్తారు. కాసు ( Coin ), చిరుత ( Cheetha ), చక్కెర ( Sugar ), మంత్రం (Mantra ) మొదలైనవి.

20. ***వినడం రకాలను :***

వినడంలో ఉన్న నిర్ధిష్టమైన ఉద్దేశం మాట్లాడటంలో ఉండదు. మన చెవికి ఎన్నో శబ్ధాలు. మాటలు వినపడి మనం ఎన్నెన్నో విషయాలను వింటూ ఉంటాము. దేనిని ఉద్దేశపూర్వకంగా వింటామో దానిని వినడం అని చెప్పవచ్చు. వినడం పైకి చూడడానికి ఏకముఖ ప్రక్రియగా కనిపిస్తుంది. ఎవరి మాటలైనా శ్రద్ధగా విని అర్థం చేసుకోవడం ముఖ్యం. వింటున్న విషయం మీద అవధానం కేంద్రీకరించి ఇష్టపూర్వకంగా పాల్గొనడం అవసరం అర్థం చేసుకోవడం అంటే ఇది వరకే మనలో ఉన్న జ్ఞానానికి. కొత్తగా విన్న విషయాలకు సంబంధం కల్పించడం ఈ రెండు ప్రక్రియలలో వినడం క్రియాత్మకంగా ఉండాలి. వినడం లోతుగా విశ్లేషణాత్మకంగా ఉన్నప్పుడు అర్థం చేసుకోవడం సులభమౌతుంది. మరియు విస్తారమౌతుంది. వినేవాళ్లు ఆలోచనాత్మకంగా వినాలి. ఎదిగే కొద్దీ పిల్లలు ఏది ఎలా వినాలో అర్థం చేసుకుంటారు. వినడం ఉద్దేశ పూర్వకంగా జరిగినప్పుడు ఎక్కువ ఇష్టంగా నేర్చుకుంటారు

21. ***ప్రాథమిక దశలో వినడం మరియు మౌఖిక అభివ్యక్తికరణలో ఎదురయ్యే సమస్యలు :***

- వైయక్తికమైన భాష నుంచి అందరు మాట్లాడే సామాన్య భాషా వ్యవస్థకు మార్పు. చెందేటప్పుడు భయం, అభద్రతా వాతావరణం ఉంటుంది.
- సరైన పదజాలం కొరత.
- ఇంటి భాష పదాలను మధ్య మధ్య వాడటం.



institutes.aglasem.com

aglasem.com

- ఉచ్ఛారణ పరమైన తేడాలు.
- ఒక్కరు చాలా మంది తోటి మాట్లాడేటప్పుడు కలిగే ఒత్తిడి.
- పిల్లలు ఇంటి భాష గురించి ఉపాధ్యాయులలో ఉన్న అభిప్రాయాలు.
- మాట్లాడే వాడుక భాష మీద పట్టు సాధించాలి. గ్రాంథిక భాష మీద పట్టు సాధించాలి.
- తల్లిదండ్రుల నిరీక్షణ పిల్లల మీద మరియు ఉపాధ్యాయుల ఒత్తిడి ఎర్పడుతుంది.
- ప్రారంభదశలో భాష నేర్చుకునే అనుకూలత గురించి ఉపాధ్యాయులకు మరియు పిల్లవాడి ఇంటిలో ఉన్న పరిస్థితుల గురించి జ్ఞానం మరియు అనుభవం జ్ఞానం తక్కువగా ఉండటం.

22. ***విద్యార్థి చదివే కౌశల్యం పొందిన ఉప కౌశల్యాలను గురించి :***

- అక్షరాలను పదాలను గుర్తించడం.
- గుర్తించిన అక్షరాలను పదాలను గట్టిగా చెప్పడం.
- పదం, పదగుచ్ఛాలు, వాక్యాలను గట్టిగా చెప్పడం.
- పాఠాన్ని మౌనంగా చదివి అర్థం చేసుకోవడం.
- పదాల అర్థాన్ని గ్రహించడం.
- చదివిన వాక్యాలలో ఉండే అర్థాన్ని గ్రహించడం.
- వెనుకటి అనుభవాల ఆధారంగా చదివే పాఠాన్ని అర్థం చేసుకోవడం.
- వాక్యం, వాక్యాలలో వుండే సంబంధాలను గ్రహించి పాఠాన్ని అర్థం చేసుకోవడం.
- విశేష అర్థం ఇచ్చే ఉపయోగాలను సందర్భానికి అనుగుణంగా అర్థం చేసుకోవడం.
- పదాల అర్థాన్ని సందర్భానికి అనుగుణంగా ఊహించడం.
- చదివిన పాఠం ఇచ్చే అర్థాన్ని విమర్శిస్తూ చదివి అర్థం చేసుకోవడం.

23. ***నేర్చుకునే తరగతి యొక్క లక్షణాలు :***

బాలలందరూ తెలుగు నేర్చుకునే తరగతి ఈ క్రింది అంశాలను పొంది ఉంటుంది.

- ప్రతి పిల్లవాడిని ఒక వ్యక్తిగా పరిగణిస్తారు. ఆ పిల్లవాడికి సరైన గౌరవం ఇస్తారు. వారి వైవిధ్యమైన సామర్థ్యాలను ఉపాధ్యాయులు తెలుసుకుంటారు. విద్యార్థులు ఎదుర్కొను సవాళ్లను గుర్తించి అర్థం చేసుకుంటారు. దానిని పరిష్కరించడానికి పద్ధతులను కనుగొంటారు.



institutes.aglasem.com
aglasem.com

- ఉపాధ్యాయులు తరగతి గదిలో జరుగు అభ్యసనమును అంత పిల్లల అవసరాలను తీర్చుటకై పద్ధతులను కనుక్కొంటారు. విద్యార్థులను పద్ధతి ప్రకారము మరియు వేర్వేరు విధానాల ద్వారా మౌల్యాంకనము చేయటం ద్వారా వారి తెలివిని అభ్యసనాన్ని తెలుసుగుంటారు.
- తరగతి గదిలో పిల్లలందరికీ నేర్చుకునే అవకాశం ఉంటుంది. పిల్లలు తమతమ ప్రత్యేకతకు అనుగుణంగా నేర్చుకునే వాతావరణం అనుకూలంగా ఉంటుంది.
- పిల్లల అభ్యసనం మౌల్యీకరించే వైవిధ్యత ఉంటుంది. మూల్యాంకనము విశ్వాసయోగ్యముగా, నమ్మతగినదిగా ఉంటుంది.
- జనం మరియు పోషకులు బడిలో జరుగు అభ్యసం కార్యక్రమాలకు పాలు పంచుకుంటారు.

24. ***మౌఖిక అభివ్యక్తి మరియు లిఖితరూపం :***

మౌఖిక అభివ్యక్తి సాక్షరతకూ గాడమైన సంబంధాలున్నాయి. అని చాలా సంశోధనల నుండి తెలిసి వచ్చింది. అక్షరాలను గుర్తించి, జోడించుకొని చదువుట నేర్చుకున్న పిల్లవానికి తన మౌఖిక సామర్థ్యానికి అనుగుణంగా చదివిన పాఠం అర్థం అవుతుంది అంటే మాట్లాడేటప్పుడు పదాల జోడి, వాక్య అర్థాన్ని సులభంగా ఉపయోగించగల పిల్లవాడు సహజంగానే. చదివిన దానిగ అర్థం చేసుకుంటారు. అలాగే పదసంపద లేసిని భాషయొక్క రూపాన్ని నుడిగట్టులను అర్థం చేసుకొనుటకు అవకాశం లేని అంటే కొన్ని సందర్భాలకు పరిమితమైన భాష ఉపయోగం పరిసరం నుండి వచ్చే పిల్లవానికి కేవలం అక్షరం నేర్పించి యాంత్రికంగా చదవడానికి నేర్పిస్తే ఆమెకు అర్థం కాని పదగుచ్ఛాలను ఎలా తనదిగా చేసుకుంటుంది ? అందువల్లే మాటలు, కథ, ఆట, కృత్యాల ద్వారా పిల్లలతో ఎప్పుడు సంవాదం జరపడం వారి విజయ మతమైన చదువుకు నాంది అవుతుంది. దీనితో పాటు పిల్లలకు కథ చదవడం కూడా ముఖ్యం.

- మౌఖిక భాష సామర్థ్యం ధ్వని గురించి ఆలోచన
- అక్షరజ్ఞానం మరియు అక్షర యొక్క ఉద్దేశ్యజ్ఞానం
- రాయండ యొక్క పరికల్పన

25. ***భాష యొక్క ప్రగతిని మదింపు చేసే అంశాలు :***

- విని అర్థం చేసుకొనే సామర్థ్యం
- భావనల అభివ్యక్తి
- మౌఖిక అభివ్యక్తి



institutes.aglasem.com
aglasem.com

- సమాచార మరియు ఆలోచనల అభివ్యక్తి
- జట్టులో అభిప్రాయం పంచుకోవడం
- *పఠనం / చదవడం :*
  - వర్ణమాల యొక్క పరిచయం
  - పదం గుర్తించడం
  - చదివిన దానికి అర్థం చేసుకోవడం
  - పదసంపద అభివృద్ధి
- *రాయడం :*
  - రాయడంలో ఆసక్తి
  - చిత్రం వేయడం
  - అక్షరం / పదం / వాక్యం రాయడం
  - సొంతంగా రాయగల్గటం

26. ***విద్యార్థి నేర్చుకొనుటకు ఉన్న అడ్డంకులు మరియు వాటిని అధిగమించి నేర్చుకునే మార్గాలు :***

- వినడం భాష నేర్చుకునేందుకు చాలా పెద్ద పాత్ర పోషిస్తుంది తరగతిలో శ్రవణ దోషం ఉన్న వారికి సరిగా అంతయు వినబడదు. సరిగా వినపడనందువల్ల పిల్లవానికి భాషాసామర్థ్యం తక్కువగా ఉంటుంది. దీని నుంచి ఉపాధ్యాయులు చెప్పే భాష పిల్లవానికి క్లిష్టంగా అనిపోస్తుంది.
- శ్రవణ దోషము ఉన్న విద్యార్థులు శబ్దము చేయు వ్యక్తికి దగ్గరగా ఉండాలి. తరగతిలో ఇలాండి పిల్లలను ఉపాధ్యాయులకు దగ్గరగా కూర్చోబెట్టాలి టీవీ చూస్తే టీవికి దగ్గరగా కూర్చోవాలి.
- చుట్టు పక్కల పిల్లలు నిశ్శబ్దంగా ఉండాలి. దీనికి సహ అధ్యాయులు సహకరించాలి.
- చెప్పిన సూచనలను విని తిరిగి చెప్పడానికి అవకాశం ఇవ్వాలి.
- ఆలకంచి అర్థం చేసుకోవడానికి స్నేహితులు తప్పక ప్రోత్సహించాలి.
- సంజ్ఞల ద్వారా కూడా సూచనలు ఇవ్వవచ్చు.
- విద్యార్థికి శ్రవణదోషం, మాట్లాడు దోషం దృష్టిలోపం కంటదోషం, నిదానముగా నేర్చుకొనేవారు, మొదలైన అంశాలనుంచి విద్యార్థి సామర్థ్యాలను పెంపొందించాలి.



institutes.aglasem.com
aglasem.com

27. **పిల్లల అభ్యసనముయొక్కమూల్యాంకము :**

పిల్లలందరూ నేర్చుకోవాలి అనేది స్పష్ట ఉద్దేశం దీనికి పాలకులు, ఉపాధ్యాయులు పరస్పరం సహకారం అవసరం, ఎల్లప్పుడూ అందరినీ ఒకే గీతిలో చూడడానికి కుదరక పోవచ్చు. అప్పుడు మనం మూల్యాంకనం కోసం తయారు చేసుకునే రూబిక్స్ కూడా సవ్యంగా ఉండాలి. ఎదైనా విషయం చెప్పాలి అన్నప్పుడు మాట్లాడడానికి సాధ్యం లేని పిల్లలకు దృశ్య మాధ్యమాల ద్వారా సహాయం పొందాలి. ఇతరుల వివరాలు చెప్పేటప్పుడు మాట్లాడడానికి అవసరం ఉన్నప్పుడు వీరికి బొమ్మల ద్వారా చెప్పాలి పిల్లల మూల్యాంకనము చేయు ఉద్దేశ్యము వారికి నేర్చుకునే దానికి అనుకూలంగా ఉండాలి. నేర్చుకునే దాని గురించి తీర్పు చెప్పడంకాదు. అనే విషయం మనం గుర్తించుకోవాలి.

ఈ రకంగా చేర్చుకోవడం తరగతి గదిలో చేసే వారికి ఏం జరుగుతుంది అనేది తెలియక గందర గోళానికి లోనవుతారు. స్పష్టమైన ఉద్దేశ్యంతో ప్రతి విద్యార్థికి ఏమి నేర్చుకుంటున్నాడు అనేది ఖచ్చితంగా ఉపాధ్యాయుడు అర్థం కావాలి.

28. **బాల సాహిత్యం :**

పిల్లలకు తెలుగులో రచించిన బాల సాహిత్య అవగాహన, సమీక్ష, అధ్యయనము, అస్వాదనులు, ఛాత్రోపాధ్యాయులు, ఆ క్షేత్రంలో వనరులు గురించి ఒక విధమైన సమగ్ర జ్ఞానాన్ని పెంచుకోవటానికి సహాయపడతుంది. అందుకోసం :

బిరుదురాజు రామరాజు

చింతా దీక్షితులు

నాళం కృష్ణరావు

పుస్తకాలు : చందమామ కథలు, బాల భారతి, బాలమిత్ర, మొదలైన రచయితలు ప్రాచీన పిల్లలకు పఠన సామాగ్రిలో చేర్చాలి. చాత్రోపాధ్యాయులను చిన్న జట్టుగా విభజించి వారు సేకరించిన సమాచారాన్ని వనరులను సరైన విధానంలో ప్రదర్శించాలి. తరువాత ఈ రెండు విధాల సంగ్రహించిన మరియు నేర్చుకున్న పూర్తి సంవత్సరం వేరు వేరు సందర్భాలలో ఉపయోగించాలి. ఇందుకోసం ప్రతీ విద్యార్థి సమాచార సేకరణ అధ్యయనం చేసి దాన్ని ఒక చోట భద్ర పరచటం ముఖ్యం.



institutes.aglasem.com

aglasem.com